## పసికందు మృతదేహం

దొమ్మలూరు రెండవ స్టేజ్‌లోని మురికికాల్వలో పడి ఉన్న పసికందు మృతదేహాన్ని ఇందిరానగర పోలీసులు స్వాధీనపరచుకున్నారు. మృతదేహాన్ని కుక్కలు పీక్కుని తినటాన్ని గుర్తించిన పాలికె సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## రైలు ఢీకొని మహిళ మృతి

పట్టాలు దాటుతున్న సమయంలో రైలు ఢీకొనటంతో తలకు గాయాలై నిమ్హాన్స్ ఆసుపత్రి చేరిన గుర్తు తెలియని మహిళ శనివారం ఉదయం మృతి చెందింది. మృతురాలికి సుమారుగా 40 ఏళ్లు ఉంటాయి. మాగడిరోడ్డు కె.పి.అగ్రహార వద్ద ట్రాకు దాటుతున్న సమయంలో శుక్రవారం రాత్రి ఆమె ప్రమాదానికి గురైంది. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. చికిత్స కోసం నిమ్హాన్స్‌కు తరలించగా అక్కడ ఆమె మృతి చెందింది.

## వడ్డీ వ్యాపారి అరెస్టు

**బెంగళూరు:** అనుమతి లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తూ, ఎక్కువ వడ్డీలకు రుణాలు ఇస్తోన్న బి.రామకృష్ణ (52) అనే వ్యక్తిని సీసీబీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.1.87 లక్షల నగదు, సంతకాలు చేసి ఉన్న కొన్ని ఖాళీ చెక్కులను, ప్రామిసరీ నోట్లు, బాండు పేపర్లు స్వాధీనపరచుకున్నారు. పోలీసుల కథనం మేరకు నిందితుడు నాగేంద్ర బ్లాక్ నివాసి. గత రెండేళ్లలో రూ.50 లక్షల మేర నగదును వడ్డీలకు తిప్పినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. డబ్బు అవసరం ఉన్నవారికి నూటికి రూ.15 నుంచి రూ.20 చొప్పున వడ్డీ వసూలు చేసేవాడని పోలీసులు తెలిపారు. కొందరు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు

# దుర్వినియోగమవుతున్న గృహహింస చట్టం

**బెంగళూరు:** గృహహింస చట్టం 498-ఎ దుర్వినియోగమవుతోందని భారతీయ కుటుంబ సంరక్షణ సమితి ప్రతినిధులు టౌన్‌హాల్ ముందు శనివారం ఆందోళన నిర్వహించారు. చట్టంలో సవరణలు చేయాలన్న తమ డిమాండును కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆందోళనకారులు ఆక్రోశించారు. మహిళలకు భద్రత పేరిట వయోవృద్ధులను, అమాయకులను జైలుకు పంపిస్తోన్న చట్టంలో తక్షణమే సవరణలు చేయాలని, తప్పుడు కేసులు పెడుతున్న మహిళలకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు నినాదాలు చేశారు.



ఆందోళన చేస్తోన్న భార్యా బాధితులు

# కార్లదొంగగా మారిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు

బెంగళూరు, సెప్టెంబరు 17 (న్యూస్‌టుడే): కె.ఆర్.కూడలి సమీపంలోని బహుళ అంతస్తుల కట్టడం వద్ద కార్లను దొంగిలిస్తోన్న ఆరోపణలపై యతీష్‌కుమార్ (35) అనే వ్యక్తిని విధానసౌధ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి ఖరీదైన ఆరు కార్లను స్వాధీనపరచుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో నిందితుడు ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేసేవాడు. వివాహితుడైన ఇతను విలాసవంత జీవితాన్ని గడిపేందుకు అలవాటు పడి పీకలదాకా అప్పులు చేసుకున్నాడు. చెడు అలవాట్లకు లోనయ్యాడు. దీంతో విధులకు సరిగా హాజరు కాకపోవటంతో సంస్థ యాజమాన్యం అతన్ని విధుల నుంచి తప్పించింది. భార్య నగలు విక్రయించి ఖర్చు చేసుకున్నాడు. తరువాత తన కారును కూడా విక్రయించుకున్నాడు. చివరకు కార్ల దొంగతనాలను మొదలు పెట్టాడు. కారును కొనే నెపంతో షోరూంకు వెళ్లి ట్రయిల్ పేరుతో వెళ్లేవాడు. కారు తాళాలను సబ్బుపై

పత్రాలు సృష్టించి విక్రయించేవాడు. ఒక కారును మనోజ్‌కుమార్ అనే స్నేహితునికే విక్రయించాడు. తనిఖీల్లో అది దొంగిలించిన కారని పోలీసులు గుర్తించి మనోజ్‌కుమార్‌ను నిలదీయగా, యతీష్ కుమార్ వివరాలను చెప్పాడు. అతన్ని పట్టుకుని విచారణ చేయగా నేరాలు వెలుగు చూశాయి. ఇతని నుంచి మరిన్ని వివరాలను రాబట్టేందుకు పోలీ

## కోర్కె తీర్చలేదని...
# మహిళ సజీవ దహనం

**బెంగళూరు:** అమాయకురాలైన షాహిదాబేగం (32) అనే మహిళను వంచించి, తన కోరిక తీర్చలేదని ఆమెను సజీవదహనం చేశాడు మురాద్ బాబా అనే కిరాతకుడు. కె.ఆర్.పురం పోలీసుల కథనం మేరకు ...పుంగనూరుకు చెందిన షాహిదాబేగం, బషీర్‌లు భార్యాభర్తలు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కట్నం విషయంలో గత ఎనిమిది నెలలుగా మనస్పర్థలు వచ్చి వీరు విడిగా ఉంటున్నారు. భర్తతో సఖ్యతగా ఉండేలా చూస్తానని మురాద్‌బాబా అనే వ్యక్తి ఆమెను నమ్మించాడు. పిల్లలిద్దరినీ సిటీమార్కెట్లో ఉన్న ఒకరి ఇంట్లో పనికి చేర్పించాడు. శుక్రవారం రాత్రి కె.ఆర్.పురంలోని సుభాష్ నగరలో ఉంటున్న షాహిదా బేగం ఇంటికి వచ్చాడు. ఆమెపై అత్యాచారానికి యత్నించగా ఆమె ప్రతిఘటించింది. పక్కనే ఉన్న కిరోసిన్‌ను ఆమెపై పోసి నిప్పుపెట్టి నిందితుడు పరారయ్యాడు. ఇంట్లో నుంచి కేకలు, పొగలు రావటం చూసిన ఇరుగు పొరుగు వారు అక్కడికి వచ్చేసరికి బాధితురాలు మంటల్లో కాలిపోతూ ఉంది. మంటలు ఆర్పి, ఆమెకు ప్రాథమిక చికిత్స చేసి పోలీసుల సహాయంతో ఆసుపత్రికి తరలించారు. ఆమె శనివారం మృతి చెందింది.

## సీనియర్లను నిర్లక్ష్యం చేయొద్దు

**బెంగళూరు**: సమాజ శ్రేయస్సుకు శ్రమించిన సీనియరు సిటిజన్లను నిర్లక్ష్యం చేయవద్దని చిత్రనటి తార పిలుపు నిచ్చారు. డిగ్నిటీ ఫౌండేషన్ శనివారం నిర్వహించిన రిటైర్‌మెంట్ ఎక్స్‌పో-2011ను ప్రారంభించి మాట్లాడారు. వృద్ధులను గౌరవించి, వారికి ప్రాధాన్యత ఇచ్చే మళ్లీ ఉమ్మడి కుటుంబ